






# ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి) మార్చి 17:

ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనిజిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్ వైద్యాధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాపన్నపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలిం చారు.జిల్లా వైద్య స్క్రీనింగ్ శిబిరం -- సమగ్ర నివేదిక గురించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య స్క్రీనింగ్ జిల్లాలోని అన్ని పీహెచ్ సి లు మరియు సబ్ సెంటర్లలో ఈ శిబిరాలు నిర్వహించబడి నవని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 157 సబ్ సెంటర్లు మరియు 19 పీహెచ్ సిలలో స్క్రీనింగ్ కార్యక్రమం జరగగాఈ శిబిరాలలో మొత్తం 1307 మంది హైపర్‌టెన్షన్ (బీపీ పరీక్ష) ,డయాబెటిస్ (రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష)క్యాన్సర్ స్క్రీనింగ్ (మౌఖిక మరియు స్తన క్యాన్సర్)హీమోగ్లోబిన్ పరీక్ష తదుపరి పరీక్షల కోసం 313రక్త నమూనాలు సేకరించబడిందన్నారు..ఈ రక్త నమూనాలను టి-హబ్ నమూనా రవాణా వ్యవస్థ ద్వారా టి-డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు పంపబడినవని వివరించారు..

5 లో..

# రైతులు కిసాన్ మేళాలో పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 17:



మెదక్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18-03-2026న రైతులకు ఉపయోగకరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు "కిసాన్ మేళా" కార్యక్రమాన్ని తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

2 లో..

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులకు సకాలంలో రుణాలు అందించడం, వ్యవసాయానికి అవసరమైన ఆర్థిక సహాయం కల్పించడంలో సహకార సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నూతన భవనం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మిగతా 3లో...







పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:

మెదక్ జిల్లా అల్లాదుర్గ్ సర్కిల్ పరిధిలోని శంకరంపేట (ఏ) పోలీస్ స్టేషన్ లో యజమానులు లేకుండా వదిలివేయబడిన 7 వాహనాలను పోలీసులు గుర్తించి భద్రపరిచారు. పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, వీటి నమోదిత యజమానులకు ఇ

మిగతా 3లో...


## యజమానిలేని 7 వాహనాలు

# 15 రోజుల్లో స్వాధీనం చేసుకోవాలి

**పెద్ద శంకరంపేట్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి**

# రైతు భరోసాకు దరఖాస్తుల ఆహ్వానం': ఏడిఏనూతన్ కుమార్

కల్హే ర్. 17. మార్చ్ ప్రజాజ్యోతిః సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల మండలాలకు చెందిన రైతులు కొత్తగా భూమి కొనుగోలు చేసిన వారు బ్యాంకు అనుసంధానం కాని వారికి మరోసారి మంచి అవకాశం రైతు భరోసా కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు 'రైతు భరోసా' పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఖేడ్ ఏడీఏ (ఏ డి. ఏ ) నూతన్ కుమార్ తెలిపారు. ప్రస్తుత యాసంగి (2025-26) సీజన్కు సంబంధించి కొత్త అప్లికేషన్లు, బ్యాంక్ వివరాల అప్డేట్ కోసం మార్చి 25 లోపు సంబంధిత ఏఈవో



(ఏవో )లను సంప్రదించాలన్నారు. దరఖాస్తుతో పాటు పట్టా పాస్ బుక్, బ్యాంక్ పాస్ పుస్తకం, మొబైల్ నంబర్ జతచేయాలని ఆయన సూచించారు. కొత్త పాసుబుక్ కలిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ దగ్గర్లోని వ్యవసాయ అధికారులకు సంప్రదించి రైతు భరోసా వినిగాయించుకోవాలని తెలిపారు.

# డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్ కీలకం

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య-వార్తలాప్ వర్క్ షాప్ తో జర్నలిస్టులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన**

**-పిఐబి అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: ప్రస్తుత డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కృత్రిమ మేధస్సు ద్వారా తయారవుతున్న కంటెంట్, తప్పుదారి పట్టించే చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని గుర్తించి నిజమైన వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "వార్తలాప్" పేరుతో జర్నలిస్టులకు ఒకరోజు వర్క్షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ ఆధారిత హింస, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్షాప్ను ప్రారంభించారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది జర్నలిస్టులు ఈ వర్క్షాప్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందన్నారు. చిన్న తప్పుదారి పట్టించే సమాచారం కూడా సమాజంలో భయం, ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు. మీడియా ప్రజాస్వామ్యానికినాలుగో స్తంభంలాంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలసీలు, పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆమె అన్నారు. జర్నలిస్టులు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన వార్తలను అందించాలని సూచించారు. ఈ తరహా వర్క్షాప్లు జర్నలిస్టులు నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకుని తమ వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల




అధికారిక సమాచారాన్ని ప్రజలకు ఖచ్చితంగా చేరవేయడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు విస్తరిస్తున్న ఈ కాలంలో తప్పుడు వార్తలను గుర్తించి ఖండించడంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ముఖ్యమైన బాధ్యత నిర్వర్తిస్తున్నదని తెలిపారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. లింగ సమానత్వం, మహిళల సంక్షేమ పథకాలపై సీనియర్ జర్నలిస్ట్ సజయ కాకర్ల మాట్లాడుతూ... లింగ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని, పిల్లల్లో సరైన దృక్పథాన్ని తల్లిదండ్రులు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని చెప్పారు. జర్నలిజంలో ఏఐ వినియోగంపై సత్యప్రియ వివరించారు. నోట్బుక్ కేఎల్ఎం, చాట్ జీపీటీ, గూగుల్ పిన్పాయింట్, ఎలెవన్ లాబ్స్, జెమినీ ఏఐ వంటి పలు ఏఐ సాధనాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. అయితే ఏఐ వేదికలపై వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్క్షాప్ ముగింపులో జర్నలిస్టులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు పిఐబి అదనపు డైరెక్టర్ జనరల్ సమాధానాలు ఇచ్చి, వారి సూచనలు, అభిప్రాయాలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు.

# సేంద్రియ సాగుతో పంటల నాణ్యత పెంపు

**రైతులకు ప్రకృతి వ్యవసాయం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

వెల్దుర్తి-మాసాయిపేట్ ప్రజాజ్యోతి మార్చ్ 17: మాసాయిపేటలో "రైతు నేస్తం" కార్యక్రమం సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ మార్గదర్శకత్వంలో రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయం విధానాలను వీక్షించి, అనేక కీలక విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా





కార్యాలయ టెక్నికల్ అధికారి యాదగిరి, వ్యవసాయ అధికారి వి. కవిత, హకీమ్పేట్ సర్పంచ్ దీప్తి, బొమ్మారం సర్పంచ్ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి రజితతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం దరఖాస్తులు

**- వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్**

కౌడిపల్లి, ప్రజా జ్యోతి, మార్చి 17: రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందేందుకు అర్హులైన రైతులు దరఖాస్తులు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి స్వప్న సూచించారు. గత సంవత్సరం కాలంలో 28-02-2026 వరకు కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు అవసరమైన పత్రాలతో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఖాతా వివరాలు, అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ను జత చేసి సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని సూచించారు. ఇంతకు ముందు రైతు భరోసా లబ్ధి పొందిన రైతులు మళ్లీ బ్యాంక్ వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, అయితే ఖాతా మార్పు కోరుకునే వారు మాత్రమే కొత్త బ్యాంక్ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీగా మార్చి 25, 2026ను నిర్ణయించినట్లు తెలిపారు. అర్హులైన రైతులు గడువులోపు తమ దరఖాస్తులు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.



# నేడు తూప్రాన్ మున్సిపాలిటీలో తైబజార్ వేలం

**-మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి**

తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 17: మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ మరియు పశువుల సంతల కోసం వేలం ప్రక్రియ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. ఈ వేలం కార్యక్రమం బుధవారం (18-03-2026) ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో జరుగుతుందని ఆయన తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన అభ్యర్థులు ముందుగా మున్సిపల్ ఆస్తి పన్ను బకాయిలు పూర్తిగా చెల్లించి అర్హత పొందాలని ఆయన సూచించారు. తైబజార్ వేలంలో పాల్గొనాలంటే రూ. 1,00,000 డిపాజిట్ చేయాల్సి ఉండగా, పశువుల సంత వేలానికి రూ. 50,000 డిపాజిట్ కట్టాల్సి ఉంటుందన్నారు. అర్హత గల అభ్యర్థులు నిర్దేశిత డిపాజిట్ మొత్తాన్ని చెల్లించి, నిర్ణీత సమయానికి హాజరై వేలంలో పాల్గొనాలని కమిషనర్ కోరారు.




# రైతులు కిసాన్ మేళాలో పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 17: మెదక్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18-03-2026న రైతులకు ఉపయోగకరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు "కిసాన్ మేళా" కార్యక్రమాన్ని తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని పంటల దిగుబడి పెంపు, నేల ఆరోగ్యం పరిరక్షణ, సమగ్ర కీటక నియంత్రణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు విధానాలపై రైతులకు మార్గదర్శనం అందించనున్నారు. అదనంగా, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఫ్రీరాం), రైతు ఆసక్తి గుంపులు (ఫ్రీ×+o)కు సంబంధించిన శిక్షణలుమరియుసామర్థ్యాభివృద్ధికార్యక్రమాలుకూడానిర్వహించబడతాయి. కార్యక్రమంలో వివిధ వ్యవసాయ యంత్రాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శనలు ఏర్పాటు చేయబడతాయి. రైతులు తమ సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో చర్చించి పరిష్కారాలు పొందే అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. అందువల్ల, పరిసర ప్రాంతాల రైతులు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# భక్తిశ్రద్ధలతో తూప్రాన్‌లో ఎల్లమ్మ మాత కళ్యాణం

తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో శ్రీ రేణుక ఎల్లమ్మ మాత కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తుమ్మె ద శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



తూముకుంట నర్సారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, అమ్మవారికి ఓడిబియ్యం సమర్పిస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జింక మల్లేష్, ఆర్. నాగరాజు గౌడ్, దీపక్ రెడ్డి, గుజ్జ మహేష్ యాదవ్, నాగేష్ ముదిరాజ్, కాంచరీ శ్రీహరి, తుమ్మెట మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:
పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. పేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అసురీ మురళి పంతులు ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పవిత్రమైన పర్వదినమని, ఈ నెలలో మనుషుల మధ్య ప్రేమ, ఐక్యత, సహన భావాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఇలాంటికార్యక్రమాలుసామాజికసౌహార్దాన్నిపెంపొందించడంలో కీలకమని, అన్ని మతాల ప్రజలు కలిసి పండుగలను జరుపుకోవడం మంచి సంప్రదాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువులో పడి ఇరిగేషన్ ఉద్యోగి మృతి

కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 17 : ప్రమాదవశాత్తు చెరువులో పడి నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు కథన ప్రకారం మండల పరిధిలోని పోతం శెట్ పల్లి గ్రామానికి చెందిన బోల అంజన్ కుమార్ వయసు (41 ) వృత్తి రీత్యా మహబూబ్ నహర్ కెనాలు పై (ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లస్కర్ ) ప్రతి రోజు మాదిరిగానే ఉదయం అందాక 9 గంటలకు డ్యూటీ కి వెళ్లి విధులు



ముగించు కొని తిరిగి సాయంత్రము 5 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. తర్వాత కొద్దిసేపటికి బాత్రూం కని గ్రామ శివారులోని అప్పచెరువు వద్దకి వెళ్లి చెరువులోకి దిగి శుభ్రపరుచుకునే సమయం లో ప్రమాదవశాత్తుగా కాలు జారీ అప్పచెరువులో పడి మునిగి మృత్యు వాతపడ్డాడు. భార్య బోల యశోద ఫిర్యాదు మేరకు ఎస్ఐ అహ్మద్ మోహినోద్దీన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎ ఎస్సై సుధాకర్, సిబ్బంది జోగయ్య లు ఉన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం



వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 17:
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి 49వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారి దివ్య కళ్యాణాన్ని తిలకించి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ భక్తి మార్గంలో నడుస్తూ భగవత్ నామస్మరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులకు సకాలంలో రుణాలు అందించడం, వ్యవసాయానికి అవసరమైన ఆర్థిక సహాయం కల్పించడంలో సహకార సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నూతన భవనం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఈ సంఘం దోహదపడుతుందని పేర్కొన్నారు .ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాయిని మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారా గౌడ్, ఆసూరి మురళి పంతులు, ఆర్ ఎన్ సంతోష్ కుమార్, పేట ఉప సర్పంచ్ ఎర్ర రాజు గౌడ్ ప్రాథమిక సహకార సంఘం ఉద్యోగులు మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యజమానిలేని 7 వాహనాలు 15 రోజుల్లో స్వాధీనం చేసుకోవాలి

**పెద్ద శంకరంపేట్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి**






పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:
మెదక్ జిల్లా అల్లాదుర్గ్ సర్కిల్ పరిధిలోని శంకరంపేట (ఏ) పోలీస్ స్టేషన్ లో యజమానులు లేకుండా వదిలివేయబడిన 7 వాహనాలను పోలీసులు గుర్తించి భద్రపరిచారు. పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, వీటి నమోదిత యజమానులకు ఇప్పటికే భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), 2023 చట్టంలోని సెక్షన్ 106 ప్రకారం భారత తపాలా ద్వారా నోటీసులు పంపినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదన్నారు. దీంతో ఈ ప్రకటన ద్వారా చివరి అవకాశం కల్పిస్తూ, సంబంధిత యజమానులు లేదా చట్టబద్ధ హక్కు కలిగిన వారు ప్రకటన తేదీ నుంచి 15 రోజుల్లోపు శంకరంపేట (ఏ) పోలీస్ స్టేషన్‌కు హాజరై, వాహనాల అసలు నమోదు పత్రం (ఆర్‌సీ)తో పాటు ఇతర అవసరమైన పత్రాలు చూపించి తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. గడువులో ఎవరూ హాజరుకాకపోతే, ఈ వాహనాలను యజమాని లేని ఆస్తిగాపరిగణించి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 503 ప్రకారం వేలం వేయడం లేదా చెత్తగా (స్క్రాప్) మార్చడం వంటి చట్టపరమైన చర్యలుతీసుకుంటామని తెలిపారు. ఈ వాహనాల్లో టీవీఎస్ ఎక్స్ఎల్, యమహా ఎఫ్‌జెడ్, బజాజ్ అవెంజర్, హీరో స్ప్లెండర్ మోటార్ సైకిళ్లు, డీజిల్ ఆటో రిక్షా ఉన్నాయి. ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక 'ఇఫ్తార్' వేడుక

**- మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్- నర్సాపూర్‌లో ఘనంగా ప్రభుత్వ ఇఫ్తార్ విందు**





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన అధికారిక ఇఫ్తార్ విందు మంగళవారం సాయంత్రం స్థానిక సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంధ్యా సమయంలో ముస్లిం సోదరులతో కలిసి చైర్‌పర్సన్ ఇఫ్తార్ విందులో పాల్గొని పండ్లను స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మతాల ఆచారాలకు, సంప్రదాయాలకు సమ ప్రాధాన్యతనిస్తుందని కొనియాడారు. "రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని, అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన గంగా-జమునా తెహజీబ్ సంస్కృతికి అద్దం పడుతుందని ఆమె పేర్కొన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగగా, ఆర్ఐ సిద్ధిరామిరెడ్డి, ప్రభాకర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, పట్టణ ముస్లిం మత పెద్దలు, కమిటీ ప్రతినిధులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం అందరికీ విందు వడ్డించారు.

# సంగారెడ్డి జిల్లాయువతకు స్వయం ఉపాధి అవకాశాలు

**స్వయం ఉపాధి డైరెక్టర్ రాజేష్ కుమార్**

**కల్హే ర్. 17.మార్చి. ప్రజా జ్యోతి:.**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఏసీ, ఫ్రిడ్జ్ రిపేరింగ్ కోర్సులో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన 19-45 ఏళ్ల మధ్య వయసున్న యువకులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను 9490103390 నంబర్కు వాట్సాప్ చేయాలని సూచించారు. స్వయం ఉపాధి పొందాలనుకునే యువతకు ఇది మంచి అవకాశం యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా బేటీ జన్మోత్సవం నిర్వహణ. ఐసిడిఎస్ సిపిడిఓ సుజాత

**-బేటీ బచావో బేటీ పడావో పథకం ప్రాముఖ్యతపై అవగాహన**

**-బేటీ జన్మోత్సవ కిట్లు పంపిణీ-జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి**



**కల్హే ర్ /ఖేడ్, మార్చి 17.: ప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం. సహకారంతో బేటీ జన్మోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహింనట్లు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశు వులను గౌరవిస్తూ బేటీ జన్మోత్సవ కిట్లు మరియు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశామన్నారు. బాలిక జననాన్ని ఆనందంగా జరుపుకోవడం ద్వారా సమాజంలో బాలికల పట్ల గౌరవ భావన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో బేటీ పడావో పథకం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే పని చేసే ప్రదేశాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపులను నివారించేందుకు రూపొందించిన పోష్ చట్టం గురించి వివరించారు. బాలికల రక్షణ, విద్య మరియు సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు. బాలిక పుట్టినప్పటి నుంచే సమాన అవకాశాలు కల్పిస్తే వారి భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య సేవలు, రక్షణ మరియు సదుపాయాలను సమయానికిఅందిస్తున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సుజాత మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారం, గర్భధారణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు మరియు చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రీజినల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనురాధ, నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ మొగులయ్య, కానిస్టేబుల్, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర అధికారులు ఆరోగ్య కేంద్రా న్ని వచ్చిన రోగులు తదితరులుపాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ జాతర

**- నాల్గవ వార్షికోత్సవ వేడుకలు**





**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 17:** శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ తల్లి జాతరను గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జాతర నాల్గవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ అమ్మవారికి సమర్పించారు. గ్రామ నుండి ప్రారంభమైన బోనాలు దేవాలయం వరకు ఊరేగింపు గ్రామ వీధులంతా ఘనంగా సాగింది. డప్పులు, డోలు చప్పుళ్ల మధ్య భక్తులు అమ్మవారిని జైజయకారాలతో కొనియాడుతూ ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే కళాకారులు నృత్యాలు,మరుగుజ్జుల సంప్రదాయ వేషధారణలు ధరించి కళాత్మక ప్రదర్శనలు చేస్తూ జాతరలో సందడి చేశారు. గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఎల్లమ్మ తల్లి కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ సంఘం సభ్యులు,యువకులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండాపూర్ లో గ్రామసభ

**.- సర్పంచ్ రాము యాదవ్ అధ్యక్షతన**

**మనోహరాబాద్, మార్చ్ 17 ( ప్రజా జ్యోతి):**
మండలం లోని కొండాపూర్ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ నూకల రాము యాదవ్,ఆధ్వర్యంలో మంగళవారం,గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఆదినారాయణ,పలు అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా అంగన్ వాడి ప్రహరీ గోడ, నూతన గ్రామ పంచాయతీ భావన నిర్మాణం, కొరకు ముందుగా శంకుస్థాపన చేసిన స్థలం వద్ద నిర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగింది, సీనియర్ మేట్ రాజీనామా చేయడంతో నూతన సీనియర్ మేట్ ఏర్పాటుకు సన్నాహాలు ఏర్పాటు చేయడం పై చర్చ జరిగింది, ఎన్ ఆర్ జి ఎస్ నిధుల పై చర్చ గ్రామ సేవకుల కొరత ఏర్పడం, ఇందులో భాగంగా ఏపీవో మాట్లాడుతూమల్టిపార్పాస్ పరిధి లోసిపాయి సిబ్బంది కి జీత భత్యాలు పెంచడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ అన్ని వసతులు ఉన్నాయని కానీ మన గ్రామంలోఅన్నికొరతలు ఉన్నాయని గ్రామస్తులు వాపోయారు. ఇందులో గ్రామ సెక్రెటరీ సంతోష్, రెవెన్యూ అధికారి వేణు,ఉప సర్పంచ్ బద్రి మాధవ వెంకటేష్ యాదవ్,, వార్డు సభ్యులు గొల్ల రాధిక, ఎల్మ భాస్కర్, చింతలబాబు, శ్రీకాంత్, రేణుక, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ గౌడ్, తుడి బాబు, నాయకులు బద్రి చిన్న నాగరాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 'గ్యాస్' సెగ.. మూతపడ్డ వ్యాపారాలు

**-భయం గుప్పిట్లో నిర్వాహకులు.. హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల బంద్**

**నర్సాపూర్ (ప్రజజ్యోతి):** పట్టణ కేంద్రంలో గ్యాస్ సెగ వ్యాపారాలను కుదిపేస్తోంది. నిన్నటి వరకు గృహగ్యాస్ సిలిండర్లతో గుట్టుచప్పుడు కాకుండా సాగిన వ్యాపారాలు, అధికారుల ఆకస్మిక దాడులతో ఒక్కసారిగా నిలిచిపోయాయి. వాణిజ్య అవసరాలకు కమర్షియల్ సిలిండర్లను వాడాల్సి ఉండగా, తక్కువ ధరకు వస్తుందనే ఆశతో చాలామంది నిర్వాహకులు డొమెస్టిక్ సిలిండర్లపైనే ఆధారపడ్డారు. అధికారుల తనిఖీలు ముమ్మరం కావడంతో పట్టణంలో దాదాపు 50 శాతం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు మూతపడ్డాయి.



**-అధికారుల కొరడా.. 46 సిలిండర్లు స్వాధీనం:**పట్టణంలో డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపారాలకు వాడుతున్నట్లు పౌర సరఫరా అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు పట్టణ కేంద్రంలో మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో వాడుతున్న 46 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పరిణామంతో అక్రమంగా గ్యాస్ వాడుతున్న వ్యాపారుల్లో వణుకు మొదలైంది. అధికారుల దాడుల భయంతో సగానికి పైగా హోటల్ నిర్వాహకులు స్వచ్ఛందంగా షట్టర్లు దించేశారు. కమర్షియల్ గ్యాస్ ధరలు భారంగా ఉండటం, డొమెస్టిక్ సిలిండర్ల వాడకంపై ఆంక్షలు కఠినతరం కావడంతో వ్యాపారం చేయడం సాధ్యం కాదని వారు వాపోతున్నారు.

# అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడుగా ఓంకార్

**మనోహరాబాద్, మార్చ్ 17 ( ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడు మనోహరాబాద్ మండల్ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది లింగారెడ్డి పేట చెందిన కె.ఓంకార్ గారిని ఈరోజు నియమించడం జరిగింది దీంట్లో భాగంగా కే .ఓంకార్ మాట్లాడుతూ మనోహరాబాద్ మండల్ లో అన్ని గ్రామాలలో అంబేద్కర్ ఇజం మరింత ముందుకు తీసుకెళ్తానని అలాగే అంబేద్కర్ ఏదైతే కలలుగన్న బహుజన రాజ్యాధికారం రావాలని నిరంతరంగా దీనికి కృషి చేశానని తెలియజేస్తున్నాము తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు ఏ. రాజలింగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండుగళ్ల కిషన్ మరియు మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్ అజీజ్ మరియు మెదక్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ముఖద్దం సుధాకర్ మరియు కార్యక్రమంలో. ఏ. సత్యనారాయణ



# విజయలక్ష్మి హాస్పిటల్ తనిఖీ

**షోకాస్ నోటీసులు జారీ**

**జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

**తొర్రూరు , మార్చి 17 ( ప్రజా జ్యోతి ):**

తొర్రూరు పట్టణంలోని విజయ లక్ష్మి హాస్పిటల్‌ను (డాక్టర్ పి కిరణ్ కుమార్) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవలఆసుపత్రి, సంబంధితవైద్యుడిపైవచ్చినఆరోపణలనేపథ్యంలోవిచారణనిమిత్తంఈతనిఖీచేపట్టారు.అయితే, తనిఖీకి వెళ్లిన సమయంలో ఆసుపత్రి మూసివేసి ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా అక్కడ సంబంధితసిబ్బందికిషోకాజ్‌నోటీసులుఅందించినట్లుజిల్లావైద్యఆరోగ్యశాఖాధికారితెలిపారు.ఆయనమాట్లాడుతూ, ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం, నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం అస్సలు సహించబడదని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆసుపత్రి యాజమాన్యం మరియు సిబ్బందిపై ఉందని తెలిపారు.ఈ సంఘటనపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి) మార్చి 17:**

ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనిజిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్ వైద్యాధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాపన్నపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలిం చారు.జిల్లా వైద్య స్క్రీనింగ్ శిబిరం -- సమగ్ర నివేదిక గురించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య స్క్రీనింగ్ జిల్లాలోని అన్ని పీహెచ్ సి లు మరియు సబ్ సెంటర్లలో ఈ శిబిరాలు నిర్వహించబడి నవని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 157 సబ్ సెంటర్లు మరియు 19 పీహెచ్ సిలలో స్క్రీనింగ్ కార్యక్రమం జరగగాఈ శిబిరాలలో మొత్తం 1307 మంది హైపర్‌టెన్షన్ (బీపీ పరీక్ష) ,డయాబెటిస్ (రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష)క్యాన్సర్ స్క్రీనింగ్ (మౌఖిక మరియు స్తన క్యాన్సర్)హీమోగ్లోబిన్ పరీక్ష తదుపరి పరీక్షల కోసం 313రక్త నమూనాలు సేకరించబడిందన్నారు..ఈ రక్త నమూనాలను టి-హబ్ నమూనా రవాణా వ్యవస్థ ద్వారా టి-డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు పంపబడినవని వివరించారు.. అక్కడ నిర్వహించే పరీక్షల సీబీపీ (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) ఎపాూ1జ(లిపిడ్ ప్రొఫైల్)ాఖీ (లివర్ ఫంక్షన్ టెస్టులు) =ఖీ (రెనల్ ఫంక్షన్ టెస్టులు)అవసరమైన ఇతర ప్రయోగశాల పరీక్షలుస్క్రీనింగ్ సమయంలో గుర్తించిన అనుమానాస్పద కేసులను తదుపరి పరీక్షలు మరియు చికిత్స కోసం తగిన ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయడం జరిగిందన్నారు ప్రజలకు మెరుగైన సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . ప్రజలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. వైద్య స్క్రీనింగ్ శిబిరంద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో హరిప్రసాద్, మెడికల్ ఆఫీసర్ అన్వర్, సిహెచ్ఓ చందర్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ప్రణాళికతో గ్రామ అభివృద్ధి

**- ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో గ్రామాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తా**

**- వేసవి కాలంలో నీటి సమస్యపై ముందస్తు కార్యాచరణ**

**- పారిశుధ్యం నుంచి మౌలిక వసతుల వరకు ముందస్తు సమగ్ర ప్రణాళికలు**

**నెల్లికుదురు మార్చి17, (ప్రజా జ్యోతి ):**



నెల్లికుదురు మండలం గ్రామాన్ని సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని కొత్తగా ఎన్నికైన యువ సర్పంచ్ మాదరి ప్రశాంత్ వెల్ల డించారు. ప్రజా జ్యోతి ప్రతినిధితో ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరంగా అత్యు న్నత స్థాయికి తీసుకెళ్తా నన్నారు. శ్రీరామగిరి శివారు గ్రామమైన వెంకటాపూర్, తండాలు సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే చొరవ తో తండాలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి అంతర్గత రోడ్ల అభివృద్ధికి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుద లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం రాబోయే ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడతామని సర్పంచ్ స్పష్టం చేశారు. అవసర మైన ప్రాంతాల్లో తండాలో అదనపు బోర్లు ఏర్పాటు చేయడం లీకేజీల గుర్తించి వెంటనే సరి చేయడం నీటి సరఫరా కొరకు నిరంతర పర్యవేక్షించడం వంటి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రజల అవసరాలకు ఫిర్యాదు మేరకు తక్షణమే స్పందించి సహాయం అందే ల మానిటరింగ్ వ్యవస్థ అమలు చేస్తామని వెల్లడిం చారు గ్రామంలో గ్రంథాల య నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. శివారు గ్రామమైన వెంకటాపూర్ లో బతుకమ్మ ఘాటు నిర్మాణానికి, గ్రామంలో శుద్ధికరణ మినరల్ వాటర్ ప్లాంట్, పిడబ్ల్యూ రోడ్డు నుండి స్ట్రీట్ లైట్లు నిర్మాణానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. పాఠశాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపా రు.ప్రధానంగా పారిశు ధ్య న్ని ప్రధాన అంశంగా తీసు కుంటామని సర్పంచ్ వెల్లడించారు. చెత్త సేకరణ క్రమబద్ధీకరించడం వీధుల శుభ్రత మేరకు శుభ్రపరచ డం స్మశాన వాటికలో వసతులపై చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. వీధి కుక్క ల,కోతుల సమస్య తీవ్రంగా ఉన్నందున ప్రజల భాగస్వామ్యంతో ప్రధాన సమస్యగా పరిగణలో తీసుకొని ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తామన్నారు. ప్రతిరోజు వార్డును పర్యవేక్షిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు.అన్ని వార్డుల కు సమానంగా సమాన ప్రధాన ప్రాధాన్య తగా ఇస్తూ,దశలవారీగా వార్డు సభ్యుల సహకారం సమిష్టి నిర్ణయాలతో దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తా మని స్పష్టం చేశారు.